నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం 25 జనవరి 2024







# అనీమియా ముక్త తెలంగాణగా రూపొందాలి

- విద్యార్థుల్లో అనీమియా నివారనే ప్రధాన ధ్యేయం.
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి జిల్లా లో అనీమియా ముక్త తెలంగాణగా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ ఏ ఒక్క విద్యార్థి రక్తహీనతతో బాధపడకూడదనీ, తెలంగాణను అనీమియా ముక్త తెలంగాణగా రూపొందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు.మంగళవారం పుల్కల్ మండలం, శివ్వంపేట స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనీమియా ముక్త తెలంగాణ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లలకు రక్తహీనత ఉండకూడదన్న ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో అనీమియా ముక్త తెలంగాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల వరకు ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆరోగ్యంగా ఉండడానికి రక్తహీనత నిర్మూలించాలని ఈ కార్యక్రమం పెట్టామని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల రోజులు ప్రతిరోజు 100 నుంచి 300 మంది విద్యార్థులకు టెస్టులు చేయడం జరుగుతుందని, రక్తహీనతతో బాధపడే విద్యార్థులను గుర్తించి, వారికి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. హిమోగ్లోబిన్ లెవెల్స్ పెరగడానికి తీసుకునే ఆహారంలో ఐరన్ లోపం లేకుండా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు.ఈ కార్యక్రమం కింద జిల్లాలోని విద్యార్థులందరికీ టెస్టులు చేయడం జరుగుతుందన్నారు.రక్తహీనత లేని ఆరోగ్య సమాజం ఏర్పడాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు.

వివరాలు 2లో

## పలు అభివృద్ధి పనులపై..
# సిఎంని కలిసాను..!
### : కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజక వర్గ అభివృాఎద్ధి పనులపై మంగళవారం దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ. బుదవారంతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవడంలో తప్పేముందని వారిపై ఆరోపణలు చేసిన వారిని ప్రశ్నించడం జరిగిందన్నారు. తనపై హత్యా ప్రయత్నం జరిగిన తర్వాత తనకు ఇచ్చిన గన్మెన్లను కుదించడం పట్ల వారి పనివేలల్లో మార్పుల పట్ల రాష్ట్ర ఇంటలిజెన్స్ ఐజీ ని కలవడం జరిగిందని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలో జరగాల్సిన అభివృాఎద్ధి కార్యక్రమాల కోసం కలవడం జరిగిందనితెలిపారు.ప్రోటోకాల్ విషయంలో నిబంధనలు పాటించడం లేదని వారికి తెలియజేయడం జరిగింది అని తెలిపారు.అనవసరంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల పైన బురదజల్లడం మానుకోవాలని సూచించారు, మెదక్ జిల్లా బిఆర్ఎస్ అడ్డా అని,ఖచ్చితంగా రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుంటామని ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మా పై బురదజల్లే కంటే ప్రజాసేవలో మాతో కలిసి రావాలని వారు ఇతర పార్టీలకు పిలువు ఇవ్వడం జరిగిందన్నారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి,నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి,జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొనడం జరిగిందనితెలిపారు.

# చదివే ధైర్యం.. చదివే శక్తి..!

## బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి.

### : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం స్థానిక టీఎన్జీవో భవన్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 20 బీసీ వసతి గృాఎహాల లో చదువుతున్న 209 మంది 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ వల్లూరి క్రాంతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ఉన్నతంగా ఎదగాలంటే చదువును నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ప్రతి విద్యార్థికి పదవ తరగతి చాలా ప్రధానమైనదని, విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదన్నారు. రానున్న 55 రోజుల్లో బాగా ప్రణాళికతో చదవాలని సూచించారు. పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఉద్భవించారు.

వివరాలు 2లో

## చివరి శ్వాస వరకు...
# కేసీఆర్ వెంటే..!






- అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిస్తే తప్పేంటి..
- కలవడం కలవడమే కొట్లాట కొట్లాటే..
- దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు..
- గత ప్రభుత్వంలో జారీ అయిన జీవోలు అమలు చేయాలని విన్నవించాం..
- అమలు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు..
- నియోజకవర్గ అభివృద్ధి కోసం వందసార్లు అయినా కలుస్తాం..
- పరిష్కారం కోసం పోరాటం చేస్తాం..
- కెసిఆర్ ఆశీర్వాదంతోనే మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించాం..

### శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు కేసీఆర్ వెంటే నడుస్తామని.. కెసిఆర్ ఆశీర్వాదంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించామని.. నమ్ముకున్న ప్రజల కోసం నియోజకవర్గ అభివృాఎద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎన్నిసార్లైనా కలుస్తామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సహచర శాసనసభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల నమ్మకంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడం జరిగిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం కల్పిద్దామని అధికారం కట్టబెట్టారని.. ఈ నేపథ్యంలో నియోజకవర్గ అభివృాఎద్ధి కోసం గత ప్రభుత్వంలో మంజూరైన జీవోల అమలు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందే తప్ప..

వివరాలు 2లో

# అనీమియా ముక్త్ తెలంగాణగా రూపొందాలి

మొదటిపేజీ తరువాయి...

పాఠశాలలోని పలువురు విద్యార్థులకు డాక్టర్లు పరీక్షించి హిమోగ్లోబిన్ శాతాన్ని చెక్ చేయడాన్ని మంత్రి స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. నిర్ణీత శాతం కన్న హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్స్ ఇచ్చారు.ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ మాట్లాడుతూ అనీమియా విముక్త్ తెలంగాణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమమని, మనిషికి రక్తం ఎంత ముఖ్యమో, రక్తానికి హిమోగ్లో బిన్ అంతే ముఖ్యమని అన్నారు. రక్తహీనత నివారణపై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత గల పిల్లలు మంచి ఐరన్ కలిగిన ఆహారం తీసుకోవాలని, మందులు కూడా వాడాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనత సమస్య లేకుండా నివారిద్దామని అన్నారు. రక్తహీనతతో బాధపడే బాలికలకు పెద్దయ్యాక గర్భసమయంలోనూ ఇబ్బందులు ఏర్పడతాయని, ఎవరు కూడా రక్తహీనత తో బాధపడకుండా కావలసిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గాయత్రీ దేవి, డాక్టర్లు, ఆందోల్ ఆర్డిఓ, పోలీస్ అధికారులు, ఎంపీడీవో, తహసిల్దార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చదివే ధైర్యం.. చదివే శక్తి..!

మొదటిపేజీ తరువాయి...

కొందరు విద్యార్థులు కలెక్టర్ తో తమ గోల్ ఐఏఎస్ కావాలని, ఏ విధంగా చదవాలి, ఇప్పటినుండి ఎలా ప్లాన్ చేసుకోవాలన్న దానిపై తమకు మార్గ నిర్దేశం చేయాలని కోరగా, ప్రణాళికతో ఉన్న సమయం, సబ్జెక్టు వారీగా ఎలా చదవాలన్నది వ్యక్తిగతంగా ప్లాన్ చేసుకోవాలని, చదివింది క్వాలిటీ గా ఉండాలని, రెగ్యులర్గా రివిజన్ చేసుకోవాలని, రాస్తూ చదవాలని, మానసికంగా స్థిర నిర్ణయం తీసుకొని కమిట్మెంట్ తో ఉండాలని, పట్టుదలతో చదివి అనుకున్నది సాధించాలని చెప్పారు. అనుకున్నది సాధించకపోతే నిరాశ పడవద్దని, చాలా అవకాశాలు ఉంటాయన్నారు. పట్టుదలతో చదివితే విజయం సొంతమవు
తుందన్నారు.అనంతరం డోనర్ సత్యనారాయణ అందజేసిన ఆల్ ఇన్ వన్ బుక్, ఎగ్జామ్ ప్యాడ్ ,జామెట్రీ బాక్స్ లను విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్, పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్, మోటివేట్ స్పీకర్ మల్లికార్జున్ రావ్, కూన వేణుగోపాల్, ఆయా సబ్జెక్టుల ఎక్స్పర్ట్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి శ్వాస వరకు...
# కేసీఆర్ వెంటే..!




మొదటిపేజీ తరువాయి...

ఎటువంటి రాజకీయ ఉద్దేశాలు లేవని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విస్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లైనా సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామని ఈ విషయంలో ఎటువంటి అనుమానాలకు తావు లేదని తెలిపారు.సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో పోరాటాలకు సైతం సిద్ధమని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులను కలిశారని అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం తాము ముఖ్యమంత్రి కలిశామని ఈ అంశంపై రాజకీయ దుష్ప్రచారం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు.రాజకీయ వైరుధ్యాలు ఉంటే రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని కలవడం తప్పా అని ప్రశ్నించారు.కాకమ్మ కబుర్లు చెబుతూ అధికార కాంగ్రెస్ పార్టీ కాలం వెళ్లదీస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తిరిగి కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని తెలిపారు.సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు మానుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మేజా న్యూస్ ప్రతినిధి : జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు వచ్చేలా,వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల సాధనకు జిల్లాస్థాయి ఉన్నత పాఠశాలల ప్రదానోపా
ధ్యాయులు, విద్యాశాఖ అధికారులు,
పాఠశాలల (దత్తత) ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయాలనారు. జిల్లాలో వంద శాతం రిజల్ట్స్ రావాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఫోకస్ చేయాలని తెలిపారు.జిల్లాలో ఒక్కోప్రభుత్వ పాఠశాలకు ఒక్కో ప్రత్యేక అధికారిని నియమించామని, పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధులను చేయడం, ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర విషయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన చర్యలు చేపట్టాలని ప్రత్యేకాధికారులకు సూచించారు. ఆయా అధికారి బాధ్యతగా వ్యవహరించాలని రెగ్యులర్గా సంబంధిత పాఠశాలను సందర్శించి ప్రత్యేక తరగతులు షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయా, టెస్టులు నిర్వహిస్తున్నారా? అన్నది చూడాలని తెలిపారు. చదువు పట్ల పిల్లలను చైతన్యపరిచి ప్రేరణ కల్పించాలన్నారు. 55 రోజుల్లో వారు ఏ విధంగా చదవాలన్న దానిపై సలహాలు సూచనలు చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లితండ్రులకు ఫోన్ కాల్ చేయాలని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతీసుకొని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేలా సిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.షెడ్యూల్ మేరకు ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని,విద్యార్థులతో ప్రణాళికతో చదవడం, రివిజన్ చేయడం, రాస్తూ చదువుకోవడం ప్రాక్టీస్ చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో
జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి లింబద్రి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, యం.ఈ.ఓలు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేకాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్ అధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించిన జిల్లా కో ఆర్డినేటర్ అందే ప్రవీణ్...





దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/మిరుదొడ్డి మండల పరిధిలోని అందే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక ,అంగన్వాడీ పాఠశాలలో కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ అందే ప్రవీణ్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారంలో సమాన అవకాశాల కోసం మాత్రమే కాకుండా బాలిలక హక్కుల గురించి అవగాహనను పెంపొందించడం, బాల్య వివాహాలు, వివక్ష, బాలికలపై హింస వంటి సమస్యలపై పరిష్కరించేందుకు గాను జాతీయ బాలికా దినోత్సవాన్ని జరువుకుంటున్నారు అని అన్నారు. ప్రతి ఆడపిల్లకు సమాన అవకాశాలు, గౌరవం అందించడడానికి గల ప్రాముఖ్యతను జనవరి 24 తెలువుతుంది. బాలికల విద్య, శ్రేయస్సుపై ఫోకస్ చేయనున్నారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.జాతీయ బాలికా దినోత్సవాన్ని 2008 నుండి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. 2008 నుండి ప్రతి ఏటా భారత దేశం అంతటా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. లింగ అసమానత, విద్యా పరిమితులు, పాఠశాల డ్రాపవుట్ లు, ఆరోగ్య సంరక్షణ, బాల్య వివాహాలు, లింగ ఆధారిత హింసతో సతమతమౌతున్న బాలికలు ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లను గుర్తించి వాటికి పరిష్కారమార్గాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన మార్గదర్శకాలు ఇవ్వాలని అన్నారు. బాలుడు, బాలికలు సమానమని ప్రచారం చేయడంపై కేంద్రీకరించి.జాతీయ బాలికా దినోత్సవం బాలికల సామర్థ్యాన్ని పెంపొందించడంపై ఫోకస్ పెట్టాలి. బాలికలకు అవసరమైన జ్ఞానం, అవకాశాలను అందించడంపై . బాల్య వివాహాలు, పోషకాహార లోపం, లింగ ఆధారిత హింస నుండి అరికట్టే విధంగా తగిన చట్టాలను అమలు చేయాలి ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ ,ఉపాధ్యాయులు ,రమ ,బుధమ్మ,విద్యా ప్రకాష్ శివకుమార్ లక్ష్మణ్ అంజని కుమార్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు తమ కాళ్లపై తాము నిలబడాలి

## – ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య

జగదేవపూర్, మేజర్ న్యూస్: బాలికలు తమ కాళ్ళపై తాము నిలబడి పురుషులతో పాటు సమానంగా మేము అన్నీట్లలో సమానమని విద్యను ఆయుదంగా మలుచుకొని తమ జీవితాన్ని బాగుపరుచుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య సూచించారు. ఈ సందర్భంగా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ అధ్యక్షతన మండల లీగల్ సర్వీసెస్ కమిటీ నిర్వహించిన జాతీయ బాలిక దినోత్సవంలో జడ్జి సౌమ్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నేటి కాలవు బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని , బాలికలందరూ తమ కాళ్ళపై తాము నిలబడాలని, పురుషులతో పాటు సమాన అవకాశాల్ని, సమాన స్థాయిని అందుకోవాలని , విద్యను ఆయుధంగా మలుచుకొని తమ జీవితాలను బాగుపరచుకోవాలని తెలిపారు. విద్యాహక్కు చట్టం, సమాన పనికి సమాన వేతన హక్కు , పోక్సో చట్టం మొదలైన అంశాల మీద అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకురావాలని ఎమర్జెన్సీ నెంబర్లు విద్యార్థులు అందరికీ గుర్తుండాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జగదేవ్పూర్ ఎస్సై చంద్రమోహన్ , సోషల్ వర్కర్ రంగాచారి , లీగల్ రిటైనర్ నెంబర్ రాజు, నరసింహ చారి , స్థానిక సర్పంచ్ లక్ష్మి రమేష్ , స్థానిక అడ్వకేట్ రామకృష్ణ , మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదుకు మంచి స్పందన

▶▶ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ▶▶ నేడే జాతీయ ఓటరు దినోత్సవం ▶▶ పాల్గొననున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



కూకట్ పల్లి మేజర్ న్యూస్(జనవరి,24):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని ఈ విషయంలో బూత్ లెవల్ అధికారుల నుంచి ప్రతి ఒక్కరు తమ విధులు సక్రమంగా నిర్వహించారని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినందుకు రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టగా ఫారం 6 కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 1,03,688 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. అలాగే ఫారం 7 కు సంబంధించి 37,139, ఫారం 8 కు సంబంధించి 50,293, మొత్తం 1,91,120 స్వీకరించి వాటిని నమోదు (ఎంట్రీ) చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. యువకులైన ఓటర్లు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే ఈనెల 25న, (గురువారం) జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కూకట్పల్లి జేఎన్టీయూలో జరిగే ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొంటారని కలెక్టర్ గౌతం తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జరగనున్న ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా సైతం ఓటరు ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ గౌతం తెలిపారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలి

## -కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి

కర్మ న్ ఘాట్,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ బైరమల్ గూడా సాయి నగర్ కాలనీ, ప్రగతి నగర్ కాలనీ, నందునూతనంగా నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ పనులను (వరదనీటి కాలువ పనులు) మరియు నూతన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించిన చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైరమల్ గూడా సాయి నగర్ కాలనీ, వరద నీటి నివారణ కొరకు వరద నీటి పైప్ లైన్ వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు ఇండ్లలోకి ప్రవేశించడం జరుగుతుందినీ, దాని నివారణకు 1 ఫీట్ వరద నీటి పైప్ లైన్ నిర్మాణం పనులు దాదాపు రూ. 29 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న ట్లు పేర్కొన్నారు. ఇట్టి వరద నీటి పైప్ లైన్ పనులు సకాలంలో పూర్తి అయితే వరదముంపు నుండి పూర్తి విముక్తి లభిస్తుంది అని తెలిపారు. దానికి కాలనీవాసులు అధికారులకు తమ సహయ,సహకారాలు అందించి అభివృాఎద్ధిలో మీ యొక్క తోడ్పాటు అందివ్వాలని కోరారు. చంపాపేట్ డివిజన్ పరిధిలో బైరమల్ గూడా ప్రగతి నగర్ కాలనీలో రూ. 07 లక్షల రూపాయలతో మెదలు పెట్టిన భూగర్భ డ్రైనేజ్ పనులను కూడా పరిశీలించారు. భూగర్భ డ్రైనేజీ అభివృాఎద్ధి పనులలో నాణ్యత



ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. అలాగే డ్రైనేజీ పైప్ లైన్ వేసిన వెంటనే రోడ్డు నిర్మాణం కూడా చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి డీ.జీ.ఎం. సరిత మున్సిపల్ ఏ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేందర్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్ గూడూరు అవినాష్ రెడ్డి కృాఎష్ణ గౌడ్ అంజి సాయి నగర్ కాలనీ అధ్యక్షులు బాలరాజ్, పెంటయ్య గౌడ్, పాల్గున్నారు.

# మార్చి 5న రవీంద్ర భారతిలో ఓబీసీల ఆత్మీయ సమ్మేళనం

## ఓబిసి సెంట్రల్ కమిటీ చైర్పర్సన్ ఎం భాగ్యలక్ష్మి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం 56 బీసీ కులాలకు చైర్మన్, డైరెక్టర్లను నియమించి, బడ్జెట్ కేటాయించాలని, మండల కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ఓ బి సి సెంట్రల్ కమిటీ చైర్పర్సన్ ఎం. భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ఈమెరకు బషీర్బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో జాతీయ బిసి మహిళా సమాఖ్య ఓబీసీ సెంట్రల్ కమిటీ ఓబీసీ ఉద్యోగుల సమాఖ్య సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఓబీసీల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. మార్చి 5న రవీంద్రభారతిలో ఓ బీసీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని అన్నారు. స్వాతంత్రము సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ ,ఓబీసీల సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన చెందారు. ఓబీసీలు తమ సమస్యలు పరిష్కారం కావాలి అంటే... ఐక్యమత్యంతో పోరాటం చేయాలని ఆమె పిలువునిచ్చారు. వచ్చేఫిబ్రవరి 1 నుంచి ఓబీసీల సమస్యల సాధన కోసం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఓ బి సి లతో సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సమావేశాల విజయవంతానికి సహకరించాలని ఓబీసీలకు పిలువునిచ్చారు. ఈ సమావేశంలో కందూరి అచ్చయ్య ,రచ్చ శ్రీనివాస్, చిన్నయ్య దానకర్ణ చారి ఎస్ రవికుమార్ ,సిహెచ్ రమేష్ ,ఎం జయ ప్రకాష్, వై మంజుల యాదవ్, బి శ్రీకాంత్ లాల్, సువర్ణ, బెల్లం మాధవి ,యాదమ్మ గౌడ్ ,అంబిక ,యాదయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ యాదవ్ ,పద్మ ,శ్రీనిధి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## గొందళి సమాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన వకులాభరణం కృష్ణమోహన్

కూకట్ పల్లి మేజర్ న్యూస్:గొందళి సమాజ్ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను గొందళి సమాజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏక్ నాథ్ దుస్గే తో కలిసి బీసీ కమిషన్ చైర్మన్ వకులభరణం కృాఎష్ణమోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వకులభరణం కృాఎష్ణమోహన్ మాట్లాడుతూ గొందళి సమాజ్ సంఘం సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ కమిషన్ రాష్ట్ర సభ్యులు శుభప్రద్ పటేల్, గొందళి సమాజ్ సంఘం సభ్యులు పి. సంజయ్, జి.దత్తు రావు, కె.రాజు, జి.అనిల్, జి.అంబదాస్, ఎన్.దత్తాత్రేయ, టి.గురు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్ :కాప్రా డివిజన్ శ్రీరామ నగర్ కాలనీ లో సీసీ కెమేరాల ప్రారంభం కార్యక్రమానికి ముక్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లడుతూ : సీసీ కెమేరాల వలన మన ఇంటి కి అలాగే కాలనీలలో ఎర్పాటు చెయ్యటం వలన భద్రతా నిఘా పెరుగుతుందని అన్నారు. ఇళ్లలో కాని, కాలనీలలో దొంగతనాలు జరిగిన కుడా దొంగలను గుర్తించి దొంగలకు పట్టించటం లో సీసీ కెమేరాలు బాగ ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు నవీన్ గౌడ్ కాలనీ ప్రెసెడెంట్ చంద్రమౌళి ,జనరల్ సెక్రటరి పెంటారెడ్డి, ప్రెసిడెంట్ సంజీవ్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్ ,రేగళ్ల సతిష్ రెడ్డి ,తదితరులు పాల్గోన్నారు.

# 'ఎఫ్సీఐ' బోర్డు సభ్యురాలిగా 'వరలక్ష్మి'



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫుడ్ /పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్చే కన్సల్టేటివ్ కమిటీ (బోర్డుసభ్యురాలు)గా తెలంగాణకు ఎన్ వరలక్ష్మి (అచ్చయ్యనగర్, ముషీ రాబాద్) నియమితు లయ్యారు(నామినేట్). 20యేళ్ళుగా వివిధ రంగాల్లో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ నియామకం రావడం పట్ల ఎన్ .వరలక్ష్మి ఓపత్రికాప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. తెలంగాణలోని ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య సమన్వయం ,మెరుగైన సేవలు, ఫిర్యాదులస్వీరణ, పరిష్కారాలు చేసేందుకు ఈ నామినేటెడ్ పదవిఉపకరిస్తుందని వరలక్ష్మి అన్నారు. రెండేళ్ళపాటు ఈపదవి ఉంటుందని తెలిపారు. ధాన్యాల సేకరణ, నిల్వ. పంపిణీకి సంబంధించిన పలుసూచనలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ఇండియా (తెలంగాణ)బోర్డుసభ్యురాలిగా తన నియామకంపై వరలక్ష్మి హర్షం వ్యక్తం చేసారు. సంబంధిత మంత్రిత్వశాఖ, ఎంపీలకు,రాష్ట్రస్థాయి అధికారులకు వరలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజాపంపిణీ వ్యవస్థ బలోపేతానికి తనవంతు కృషిచేయనున్నట్లు ఎన్ వరలక్ష్మి తెలిపారు.



చర్లపల్లి డివిజన్ ఇంజనీరింగ్ విభాగంలో నూతనంగా ఏఇ గా అదనంగా బాధ్యతలు స్వీకరించిన కీర్తి బుధవారం ఎం ఎల్ ఏ లక్ష్మా రెడ్డి , కార్పొరేటర్ బొంతూ శ్రీదేవి యాదవ్ ల ను మర్యాద పూర్వకంగా కలిశారు.



కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్ ని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , నాగేంద్ర , కె లక్ష్మణరావు , పండుగ సూర్య , రతన్ , వేముల మహేష్ , పసుపులేటి ప్రసాద్ , సుబ్బు ,శ్రీనివాసరావు ,మధు, వీర మహిళలు ముంతాజ్ , రాధిక , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 25 జనవరి 2024

# ఘనంగా బాలికల దినోత్సవ వేడుకలు

- బాలికల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మౌనిక రాజి రెడ్డి
- బాలికల దినోత్సవం సందర్భంగా మొక్క నాటిన సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి



రాయపోల్, మేజర్ న్యూస్ : జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం మండల కేంద్రంలోని నిర్వహించారు జనవరి నెలలో వుట్టిన అమ్మాయి ఇంటి వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ హనుమండ్ల మౌనిక రాజిరెడ్డి మాట్లాడుతూ భేటీ బచావో– భేటీ పదవో కార్యక్రమంలో భాగంగా జనవరి 19 నుంచి 24 తేదీ వరకు కార్యక్రమాలు జరుగుతున్నాయని.ఇందులో భాగంగానే అవగాహన స్త్రీ శిశు సంక్షేమ శాఖ బేటి బచావో బేటి పదావో కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ లో గర్భిణీలకు మహిళలకు ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి సమానత్వం, పిల్లల హక్కులు, గర్భస్త శిశు చట్టాలపై, బాల్య వివాహాలతో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పిస్తూ, సుకన్య సమృాఎది యోజన స్కీమ్ మరియు ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, అంగన్వాడి టీచర్లు గల్వ రేఖ, పద్మ తోడేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దెడ గ్రామపంచాయతీకి రేవంత్ రెడ్డి చిత్రపటం



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వుట్టడ గ్రామంలో గ్రామ కమిటీ కాంగ్రెస్ తరవున పంచాయతీ కార్యదర్శి చక్రపాణి గ్రామ సర్పంచ్ మహాదేవ్ గారికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ నుముల రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని అందజేశారు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషమని ప్రజలు గెలిపించడం ఎంతో గర్వించదగ్గ విషయమని వారన్నారు ప్రభుత్వం పేదలకు న్యాయం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ నూరుద్దీన్ అఖిల్ తదితరులు ఉన్నారు

# ప్రేమ జంట కి వారి తల్లిదండ్రులను ఒప్పించి వివాహం జరిపించిన కాంగ్రెస్

## : కౌన్సిలర్ వుల్లగుర్ల సంతోషా లక్ష్మారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో లక్ష్మీ నగర్ లొ నివాసం ఉంటున్న చెక్కా రాజు23,సాధన 22 గత ఐదు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు.వీరి తల్లిదండ్రులు వీరి ప్రేమ ను అంగీకరించక పోవడం తో బొల్లారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు వుల్లగూర్ల లక్ష్మారెడ్డి,15వ వార్డు కౌన్సిలర్ వుల్లగూర్ల సంతోష రెడ్డి గార్లు వీరిరువురి తల్లిదండ్రులు ను ఒప్పించి, పెద్దల సమక్షంలో ఇరువురికి ప్రేమ వివాహం జరిపించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ దంపతులు మాట్లాడుతూ ఓ ప్రేమ జంట కి వారి తల్లిదండ్రులను ఒప్పించి వివాహం జరిపించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.వీరికి ఏ కష్టం వచ్చినా తమ అండదండలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మురళి, సురేందర్ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

## రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్



కొండపాక మేజర్ న్యూస్ : విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందిస్తారని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు కుకునూరు పల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలో రాజిరెడ్డి రాజు సంతోష్ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మండల వైస్ ఎంపీపీ దేవి రవీందర్ మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్యం ఉన్నవారు మాత్రమే ఉపాధ్యాయులు గా ఉంటారని వారి వల్లే విద్యార్థులకు మంచి ఉన్నత విద్య లభిస్తుందని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో సరియైన విద్య లేనివారు ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు రావడానికి వారి విద్యా బోధన దోహదపడుతుందని అన్నారు కదా 8 సంవత్సరాలతోపాటు లకడాలం పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందించినందుకు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీల సహజమే కానీ విద్యా బోధన విద్యార్థులకు ఎల్లకాలం గుర్తుంటుందని వారు గుర్తించే గుర్తు చేశారు అనంతరం ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జానకి రెడ్డి ఎస్ఎంసి చైర్మన్ సాయిలు కందూరి ఐలయ్య ఉపాధ్యాయులు కనకయ్య నరసింహులు రామారావు విద్యార్థులు పాల్గొన్నారు

# పాలమాకుల ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం




మేజర్ న్యూస్,నంగునూర్:– నంగునూరు మండలం పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదివే పై తరగతి విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా ఏటి త్రివేణి, మండల విద్యాధికారిగా డి సౌమ్య, జిల్లా ఉప విద్యాధికారిగా అక్కోజు గణేష్, జిల్లా విద్యాధికారిగా సుద్దాల రాహుల్ తదితరులు విధులు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు ఎండీ.మహబూబ్అలి, జి.సంజీవ్, ఎస్. రమణారెడ్డి, ఇ.పార్థసారథి, పి. హరికృాఎష్ణ, పీ. విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్.కోదండరామ శర్మ,పీఈటీ బి.శ్రీనివాసులు పర్యవేక్షించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# అభివృద్ధి ప్రణాళిక పై నంగునూరులో గ్రామసభ



మేజర్ న్యూస్,నంగునూర్:– నంగునూరు గ్రామ పంచాయతీ అభివృా ఎద్ధి ప్రణాళిక తయారీపై బుధవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామంలో చేయవలసిన అభివృాఎద్ధి పనులకు తీర్మానం చేశారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, ఎంపిటిసి కోల సునీత,మాజీ ఎంపీటీసీ జయపాల్ రెడ్డి,వార్డు సభ్యులు వి.జైపాల్ రెడ్డి, డి.శోభ, డి.గణేష్, టి.మాధవి,నాయకులు తుమ్మకోలు రవీందర్ రెడ్డి,దేవులపల్లి కనకయ్య, గ్రామస్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం వురపాలక సంఘం 8వ వార్డులో పర్యటించిన చైర్మెన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:వైఎస్ఆర్ కాలనీ ని మరింత అభివృాఎద్ధి చేస్తామని బొల్లారం పురపాలక సంఘం చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి అన్నారు.బుధవారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి తో కలిసి బొల్లారంలోని 8వ వార్డు వై.ఎస్.ఆర్ కాలనీ లో పర్యటించి వార్డు లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.వార్డు లొ లో డ్రైనేజీ, విధ్యుత్, మంచినీటి కొరత ఉందని ప్రజలు విన్నవించారు, దీనికి మునిసిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి స్పందిస్తూ.... త్వరలోనే మిషన్ భగీరథ నీరు ఇంటింటికి ఇస్తామని పలువార్డులలో మిషన్ భగీరథ వాటర్ లైన్ల పనులు కొనసాగుతున్నాయని అవసరమైన చోట బోర్లు వేసి త్వరలో నీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.స్థానిక కాలనీ ప్రజలు కలనీ వాసులు కృాఎతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ సంగారెడ్డి, ,ప్రశాంత్,వినోద్, వీరా రెడ్డి,నబి, రవి, అజాం, రాఘువి, లలిత,సౌజన్య, కాలనీ మహిళలు, కాలనీ యూత్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# హార్మోన్ల అసమతుల్యతే అనారోగ్యానికి కారణం

**: ఫిజీషియన్ డాక్టర్ ప్రదీప్ రెడ్డి దువ్వూరు**



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్) ద్వారా ప్రభావితమైన వారిలో హార్మోన్ అసమతుల్యత కారణంగా పురుష హార్మోన్లు సాధారణం కంటే ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నాయని, దీని కారణంగా ఋతుక్రమం తప్పడం, బరువు పెరగడం, అధిక జుట్టు పెరుగుల, మొటిమలు, అండాశయ తిత్తులు, చర్మ సమస్మలకు దారితీస్తున్నట్టు సీనియర్ కల్సల్టెంట్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రదీప్ రెడ్డి దువ్వూరు, ఎండీ (ఇంటర్నల్ మెడిసిన్) వెల్లడించారు. జాతీయ బాలికా దినోత్సవదందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హెదరాబాద్ లోని బుధవారం 'బియాండ్ ద ఎక్రోనిమ్స్: పీసీవోడీ–పీసీవోలెస్ అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. మహిళల్లో పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్, సింద్రోమ్ల వ్యాప్తి, వాటి ప్రభావం గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ లక్ష్యం. పీసీవోఎస్ ప్రారంభంలోనే రోగ నిర్ధారణ, నిర్వహణల ప్రాముఖ్యతను డాక్టర్ దువ్వూరు నొక్కిచెబుతూ, ఇది సంతానోత్పత్తి, శారీరక ఆరోగ్యం, గుండె ఆరోగ్యాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఆరోగ్యకరమెన ఆహారం, శారీరక వ్యాయామం, తగిన ఔషధాలు తీసుకోవడంతో పాటు ధూమపానం, మద్యపానం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ సమస్యను తోటి స్నేహితుల, కుటుంబ సభ్యులు, లేదా వెద్యనిపుణులతో పంచుకుని, దానికి వీలయినంత త్వరగా తగ్గించుకునేందుకు ప్రయత్నించడం మంచిదని హితవు పలికారు. అనుభవజ్ఞుడి నుంచి మహిళారోగ్య సమాచారాన్ని తెలుసుకోవడానికి, అవగాహన పొందడానికి నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంధించిన పలు ప్రశ్నలకు ఆయన తగిన జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. చివరగా, విద్యార్థులు వెద్య నిపుణుడికి జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు.





# ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలి

**–రాజీవ్ రహదారిపై గుగ్గిల్లా గ్రామస్తుల రాస్తారోకో**



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామ శివారులోని నిర్వహించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని, అనుమతులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని గుగ్గిల్ల గ్రామస్తులు డిమాండ్ చేస్తూ బుధవారం పరిశ్రమ నిర్మాణ పనులను అడ్డుకున్నారు. అనంతరం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామం స్టేజ్ వద్ద రాజీవ్ రహదారిపై గుగ్గిల్ల గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు దీంతో అనేక వాహనాలు రోడ్డు పై నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడి విరమింపజేశారు.

# ఎస్సీ సామాజిక భవన నిర్మాణ

## ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్. ; నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేట్ మండల్ కమలపూర్ గ్రామంలో బుధవారం ఎస్సీ సామాజిక భావన నిర్మాణం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారికి ఎస్సీ కమిటీ హాల్ సభ్యులు ఎమ్మెల్యే సంజీవరెడ్డికి శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ మండల నాయకులు కుట్ల రాములు మాజీ సర్పంచ్ నారా గౌడ్ సంగమేశ్వర్ సెట్ అంజిరెడ్డి సర్పంచ్ రాజు నాయక్ ఎంపీటీసీ పెరుమాడ్లు బిసి నాయకులు జనార్ధన్ సంఘయ్య ఉప సర్పంచ్ గంగారెడ్డి సాయిరెడ్డి మాజీ ఎంపీటీసీ ప్రేమ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# లక్డారం క్రషర్ల పై విచారణకు వచ్చిన పి.సి.బి అధికారులు..!

## కాలుష్య తీవ్రతపై ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారినీ..!



పటాన్ చెరు రూరల్,మేజర్ న్యూస్. ; పటాన్ చెరు మండల పరిధ లక్డారం గ్రామంలో నిర్వహింపబడుతున్న క్రషర్ల యాజమాన్యాలు కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని కాలుష్య నియంత్రణ శాఖ అసిస్టెంట్ సైంటిస్ట్ లావణ్య అన్నారు. బుధవారం ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం లక్డారం గ్రామ క్రషర్ల లో ఆమె ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా ఆమె మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ పరిశ్రమల యాజమాన్యాలు కాలుష్య నియంత్రణ శాఖ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. లక్డారం గ్రామ క్రషర్ల తీరుపై జిల్లా కలెక్టర్ ఆగ్రహంగా ఉన్నారని అన్నారం లక్డారం గ్రామస్తుల శ్రేయస్సే అధికారుల లక్ష్యం అని అన్నారు. లక్డారం క్రషర్ల తీరుపై గ్రామానికి చెందిన యువనేత చంద్రశేఖర్ గౌడ్ పోరాటం వల్ల అధికారుల్లో స్పందన మొదలైంది అన్న చర్చ సాగుతుంది. గ్రామస్తుల్లో స్పందన వచ్చి సమస్యలను అధికారుల దృాఎష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా అధికారిని అన్నారు. యాజమాన్యాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. విచారణలో గుసగుసలు..! ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం విచారణకు వచ్చిన అధికారినీ లావణ్య తో క్రషర్ యాజమాన్యం 20 నిమిషాల పాటు రహస్య మంతనాలు సాగించారు. విచారణకు వచ్చిన అధికారినీ విధులను విస్మరించి రహస్యమంతనాలు సాగించాల్సిన అవసరం ఏముందని సామాజిక కార్యకర్త చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తే సమస్యలు ఉత్పన్నం కావు అని అన్నారు. మా గ్రామ క్రషర్ల తీరు,సమస్యపై త్వరలో జిల్లా కలెక్టర్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతి పత్రం సమర్పిస్తామని తెలిపారు.



### పార్టీ సభ్యత్వ నమోదులో

# శ్రవణ్‌కు ప్రశంసలు

బెజ్జంకి,సూర్యన్యూస్: ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మానకొండూర్ నియోజకవర్గం యూత్ విభాగం తరువున అత్యధిక ఇండ్లను సందర్శించి అత్యధిక సభ్యత్వాలు నమోదుకు కృాఎషి చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలువులో కీలకపాత్ర పోషించినందుకు గాను నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శానగొండ శ్రవణ్ ప్రశంసలు అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి సురభి ద్వివేది,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి,కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షుడు పడాల రాహుల్ లు శ్రవణ్ ను అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలువుకు కృాఎషి చేయాలని సూచించారు.

# పేద ప్రజల కోస అండగా నిలిచిన మహా నాయకుడు పరిటాల రవీంద్ర



## కుసుమకుమార్

కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ : పరిటాల రవీంద్ర ఒక మనిషిగా కాక ఒక శక్తిగా వెలిగిన మహా నాయకుడు అని టిపిసిసి మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమకుమార్ అన్నారు. పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి సందర్భంగా నిజాంపేట విలేజ్ లోని వెంకట సాయి హోమ్స్ గ్రౌండ్లో శివరాం మిత్ర మండలి పరిటాల యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు, నిజాంపేట కు చెందిన తెలుగుదేశం, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అయినా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమకుమార్ మాట్లాడుతూ ఆయన మృాఎతి చెంది 19 ఏళ్లు గడిచిన ఇప్పటికీ ఆయన పై అభిమానం ప్రజల నుంచి వ్యక్తం కావడం గర్వకారణం అన్నారు. సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా దివంగత పరిటాల రవి ఎప్పుడూ పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతారని పలువురు వక్తలు కొనియాడారు. రాజకీయంగా రవిని ఎదుర్కోలేని వారు కుట్రలు చేసి ఆయన హత్యకు కారణం అయ్యారని ధ్వజమెత్తారు. రవి మరణించి 19 సంవత్సరాలు అయినా నేటికీ ఆయన పేద ప్రజల గుండెల్లో నిలిచి ఉండడానికి ఆయన చేసిన సేవా కార్యక్రమాలు కారణమన్నారు. పరిటాల రవి ఎమ్మెల్యేగా మంత్రిగా చేసిన మంచి పనులు ఎప్పటికీ తెలుగు రాష్ట్ర ప్రజలకు గుర్తుంటాయన్నారు. అనంతరంఈ శివరాం మిత్ర మండలి పరిటాల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలన్ హనుమంత్ రెడ్డి, హైదర్ నగర్ కార్పొరేటర్ శ్రీనివాస్, మాజీ కార్పొరేట్ భాను ప్రసాద్, కొలన్ లీడర్ నరసింహారెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అన్యా సత్యనారాయణ , కూన సత్యం గౌడ్ , చిల్లీస్ శ్రీనివాస్, విద్యాసాగర్ రావు, రంగరాయ ప్రసాద్, మాజీ జెడ్పీటిసి ప్రభాకర్ రెడ్డి, నిజాంపేట కార్పొరేటర్లు, శివరాం మిత్రమండలి సభ్యులు గుంటుపల్లి వంశీకృాఎష్ణ, నేలపాటి కరుణాకర్ రావు, చుండి అనంతయ్య చౌదరి, కోటపాటి రమేష్, చంద్ర వెంకటేశ్వరరావు, గంటాశరత్ అక్కినేని సుధాకర్, శశి, ఆంజనేయులు, సత్యా నాని, రావిపాటి శేషగిరి, కడియాల ఇందిరా సభ్యులు అభిమానులు పాల్గొన్నారు...

# వైభవంగా మల్లికార్జున స్వామి జాతర



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నర్సాపూర్ నియోజకవర్గం, గొల్లపల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహిఉంచారు. ఈ జాతరకు మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయ కుడు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని, స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. జాతరకు విచ్చేసిన శ్రీశైలం గౌడ్ కు డప్పు చప్పుళ్లతో ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గొల్లపల్లి మల్లన్న జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మల్లన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బుచ్చిరెడ్డి, ఆకుల సతీష్, మోతే శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## 3డి ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్లాసెస్...

# మోకాలి మార్పిడిలో విప్లవాత్మక టెక్నాలజీ

- తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటి శస్త్రచికిత్సను విజయవంతగా నిర్వహించిన ఒమేగా హాస్పిటల్స్
- ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ ఆదిత్య కపూర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆర్థరైటిస్ సమస్యలతో బాధపడే వారి సంఖ్య నా నాటికి పెరిగిపోతోందని,అందులోను ఇది భారతీయుల లో మరింతగా కనిపిస్తోందని, కొన్ని సందర్భాలలో తమ దైనందిన కార్యక్రమాలు కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తుతోందని డాక్టర్ ఆదిత్య కపూర్ పేర్కొన్నారు. మెడికల్ రంగం వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న తరుణంలో, అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక టెక్నాలజీల ద్వారా శస్త్ర చికిత్సలు చెయ్యడం కూడా సులభతరమయ్యా యని అన్నారు. శస్త్రచికిత్సలు పెరగడంతో కొత్త యూజర్ ఫ్రెండ్లీ టెక్నాలజీలు అభివృద్ధి చెందుతున్నాయి, మోకాలి మార్పిడి అనేది ఆధునిక వైద్య చరిత్రలో అత్యంత సాధారణమైన, ఖచ్చితత్వంతో విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామని అయన అన్నారు. మోకాళ్ళ మార్పిడి కి ప్రస్తుతం ఫ్రాన్స్ దేశం లో అందుబాటులో ఉన్న అత్యాధునిక డి ఆగ్మెంటేడ్ రియాలిటీ- గ్లాస్సెస్ టెక్నాలజీ ని ఒమేగా హాస్పిటల్స్ లో అందుబాటులోకి తెచ్చామని డైరెక్టర్ అఫ్ ఆర్థోపెడిక్స్ డాక్టర్ ఆదిత్య కపూర్ తెలిపారు . ఈ టెక్నాలజీ ద్వారా తానూ ఓ 60 సంవత్సరాల మహిళ కు విజయవంతగా మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించామని, ఇది తెలుగు రాష్ట్రాల్లోనే మొట్ట మొదటిదని ఆయన తెలిపారు .నిన్న శస్త్ర చికిత్స నిర్వహించామని నేడు ఆమెను డిశ్చార్జ్ చేస్తున్నామని తెలిపారు .కేవలం ఒక రోజులోనే పూర్తిగా కోలుకుని నడవగలుగుతుందని ఆయన వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పద్ధతుల్లో ఆపరేషన్ థియేటర్ లో సర్జరీల సమయంలో సర్జన్ మానిటర్లను చూస్తూ సర్జరీ నిర్వహిస్తారు అయితే ఈ నూతన విధానంలో కేవలం డి గ్లాస్సెస్ ను ధరించి సర్జరీ పూర్తి చెయ్యవచు , సర్జరీ సమయంలో 3డి స్మార్ట్ గ్లాసెస్లో పొందుపరిచిన కెమెరా ద్వారా మిల్లీమెట్రిక్ ఖచ్చితత్వంతో శస్త్రచికిత్స ప్రదేశాన్ని గుర్తించడమే గాక ప్రత్యేక అల్గారిథమ్ల ద్వారా సులభతరం చేసి ఇమేజ్ లను , సర్జరీ నిర్దిష్ట మార్కర్లను క్యాప్చర్ చేస్తుంది. (క్యూ అర్-కోడ్) ద్వారా పరికరాల యొక్క 3డి కోఆర్డినేట్లను నిశితంగా అంచనావేసి నావిగేషన్ సమాచారంను సర్జన్ ధరించిన గ్లాస్సెస్ లో ప్రదర్శించబడుతుంది దీని ద్వారా శస్త్రచికిత్స సులభతరంగా పూర్తిచెయ్యవచ్చున్నారు . మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న



వారికి ఈ టెక్నాలజీ ఒక వరం లాంటిదని , శస్త్రచికిత్స సమయంలో అతితక్కువ రక్త స్రావం, చిన్న గాటు తో నిర్వహిస్తునందున రోగి అతి తక్కువ సమయంలోనే కోలుకుని నడవగలుగుతాడని డాక్టర్ ఆదిత్య కపూర్ వివరించారు.

# ఆడపిల్లలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్లాలి

**మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకరయ్య.**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఆడపిల్లలు అన్నింటా రాణిస్తు ఆకాశమే హద్దుగా దూసుకెళ్లాలని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకరయ్య తెలిపారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం - బతకనిద్దాం చదివించి ఎదగనిద్దాం అన్నారు. మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ, ఫిట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలిక, అంతర్జాతీయ విద్యా దినోత్సవంఆర్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపూరి శంకరయ్య ఆడపిల్ల అబల కాదని, సబల అని, అవకాశాల్లో సగం ప్రధానోపాధ్యాయుడు ఎం దీన్‌దయాల్ వివరించారు. ఆరోగ్యం కాపాడుకుంటూ విద్యలో రాణిస్తు గొప్పగా ఎదగాలని ఎఫ్ఐఎఫ్ ఇన్‌చార్జ్ తలారి గణేష్ సూచించారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ జి. శివకుమార్, డి. ఊర్వశి, పి. సరోజ, వి. నాగేశ్వర్‌రావు, ఎ. హరికోటి విద్యార్థులు పాల్గొన్నారు.

# సాలర్ -ఈ-మిల్లత్ తరపున విద్యార్థులకు మోడల పేపర్‌ను పంపిణీ

## కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సాలార్ - ఈ- మిల్లత్ అధ్యక్షులు ఏం.పి.అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలమేరకు మెదక్ పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న ఉర్దు మీడియం విద్యార్థిణులకు పదవ తరగతి మోడల్ పేపర్‌లను కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నసీరుద్దీన్,ఇర్షాద్ సాఫీ,రఫీఖ్, మెరాజ్,హఫీజ్, ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాతబస్తీ గొల్లకిడికి కి చెందిన కల్లు సొసైటీ ప్రతినిధి బొంగు వినోభా గౌడ్

# ప్లాటినమ్ ఆభరణాలతో వాలెంటైన్స్ డే జరుపుకోండి

## ప్లాటినమ్ ఆభరణాలతో వాలెంటైన్స్ డే జరుపుకోండి

హైదరాబాద్, 24 జనవరి 2024: 'వాలెంటైన్స్ డే' ప్రేమలో ఉన్నవారికి, తమ భాగస్వామి పట్ల ప్రేమను వ్యక్తం చేయాలనుకునే వారికి ఒక ప్రత్యేకమైన రోజు. ఈరోజును ప్రత్యేకంగా జరుపుకునేందుకు చాలామంది ప్రణాళికలు రచిస్తూ ఉంటారు. ఈ ప్రత్యేకమైన రోజును జరుపుకునేందుకు 'ప్లాటినమ్' కంటే మెరుగైనది ఏమైనా ఉంటుందా?అంటే, లేదనే చెప్పొచ్చు. అందుకే ఈ వాలెంటైన్స్ డే ప్రేమకు చిరకాల చిహ్నం అయిన ప్లాటినమ్ తో జరుపుకోండి. ప్లాటినమ్ ఆభరణాలు ప్రేమ, ఆలోచనాత్మకతను సూచిస్తాయి. ప్రేమికుల రోజున మీ రిలేషన్ షిప్ ప్రయాణాన్ని ప్రత్యేక మైలురాయిగా భావించినా, ప్రియమైన వ్యక్తి పట్ల ప్రేమ, ప్రశంసలు వ్యక్తపరచాలని అనుకున్నా 'ప్లాటినమ్'తో కనెక్ట్ కావాల్సిందే. ఉంగరాలు, ప్రత్యేక వాలెంటైన్స్ పెండెంట్‌లు, గొలుసులు కలవు. వీటిలో నుంచి కావాల్సినవి ఎంచుకోవచ్చు. ప్లాటినన్ శాశ్వతమైన సొగసు, తెల్లటి విలువైన లోహం మీ వాలెంటైన్స్ డే వేడుకలను ఎలివేట్ చేయడానికి అనువైన ఎంపిక అవుతుంది. ఇవి 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినమ్ ఆభరణాలు, ప్రేమకు అంతిమ చిహ్నంగా నిలుస్తాయి. ఇవి నక్షత్రాల నుంచి వుట్టినవి. సహజంగా తెల్లని లోహం. ఒకరి వ్యక్తిత్వాన్ని గౌరవించడం,ఒకరి విజయాలలో సంతోషించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం వంటి ఆధునిక విలువలపైన ప్రేమను సూచిస్తుంది. ఈ సందర్భంగా పీజీఐ బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ కపుల్స్ కోసం కాంప్లిమెంటరీ లవ్ బ్యాండ్‌లు,మహిళల కోసం డిజైన్ చేసిన పెండెంట్‌లు కలవన్నారు. పీజీఐ అధీకృాఎత రిటైలర్‌ల వద్ద లభించే డిజైన్లను క్యూరేట్ చేయడానికి మా డిజైన్ భాగస్వాములతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. వాలెంటైన్స్ డే సందర్భంగా వినియోగదారులు ఎంచుకోవడానికి 'ప్లాటినమ్ డేస్ ఆఫ్ లవ్ కలెక్షన్' ఉన్నాయన్నారు. ఇవి సొగసైనవి,సమకాలీనమైనవి, బహుముఖమైనవి అన్నారు. కపుల్స్ కోసం ప్లాటినం లవ్ బ్యాండ్‌లు నమూనాలు, సెంట్రల్ మోటిఫ్‌లు, సాలిటైర్‌లతో సహా వివిధ రకాల డిజైన్లు ఉన్నాయన్నారు. పెండెంట్ల శ్రేణిలో డైమండ్ పొదిగిన, రోజ్ గోల్డ్ తో రెండు టోన్ల అల్లికతో ప్రత్యేకమైన హార్ట్ మోటిఫ్‌ల ఇంటర్‌ప్లే ఉన్నాయని పేర్కొన్నారు.

మరింత సమాచారం కోసం .. ని సందర్శించండి.



**ప్లాటినమ్ గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) గురించి ...**

ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) అనేది గ్లోబల్ ప్లాటినం ఆభరణాల మార్కెట్‌ను ప్లాటినమ్‌కు కొత్త డిమాండ్ మూలంగా అభివృాఎద్ధి చేయాలనే దృాఎష్టితో మార్కెటింగ్ సంస్థ. ఇది 1975లో చైనా, భారతదేశం, జపాన్, యూఎస్ఏ నాలుగు కీలకమైన ఆభరణాల మార్కెట్‌లలో వినియోగదారులు, వాణిజ్య ముఖ కార్యక్రమాల ద్వారా ప్రపంచ ప్లాటినం ఆభరణాల మార్కెట్‌ను పెంచడానికి అంకితమైన ప్రత్యేక బృాఎందాలతో రూపొందించబడింది. అప్పటి నుంచి ఆభరణాల అభివృాఎద్ధి ఫలితాలను అందించడంలో బలమైన ట్రాక్ రికార్డ్‌ను ప్రదర్శించింది. వివిధ కార్యక్రమాల ద్వారా, నేరుగా వినియోగదారులకు, ఆభరణాల రిటైలర్లు, తయారీదారుల సహకారంతో పీజీఐ మొదట ఆభరణాలలో ప్లాటినం కోసం అవకాశాలను గుర్తిం చడం ద్వారా వినియోగదారుల ఔన్స్ డిమాండ్‌ను సృాఎష్టిస్తుంది, ఆపై వాటిని భాగస్వాములతో అభివృాఎద్ధి చేస్తుంది. ఇది ఆభరణాలలో ప్లాటినం పట్ల శాశ్వతమైన నిబద్ధతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. పీజీఐ వినియోగదారుల మార్కెటింగ్ విద్యా కార్యక్రమాలు చక్కటి ఆభరణాలకు విలువైన మెటల్‌గా ప్లాటినం ప్రత్యేక లక్షణాల పట్ల అవగాహన, ప్రశంసలను పెంపొందించడంపై దృాఎష్టి సారించాయి. చైనా, జపాన్‌లోని నాలుగు ప్రధాన ప్లాటినం ఆభరణాల మార్కెట్‌లలో విస్తృాఎతమైన మార్కెటింగ్ కార్యక్ర మాలను నిర్వహిస్తున్న సహకార భాగస్వాములతో ప్రపంచవ్యాప్తంగా పీజీఐ పనిచేస్తుంది. యూఎస్ఏ, భారతదేశం ఈ మార్కెట్లు వ్యూహాత్మక ప్రణాళిక, మార్కెటింగ్, రిటైల్, డిజైన్, వ్యాపార అభివృాఎద్ధిలో నిపుణులతో సిబ్బందిని కలిగి ఉంటాయి. పీజీఐకి దక్షిణాఫ్రికాలోని ప్రముఖ ప్లాటినం నిర్మాతలు, ఆభరణాల పరిశ్రమతో సహ నిధుల కార్యక్రమాల ద్వారా నిధులు సమకూరుస్తారు. స్వచ్ఛత హామీ కార్యక్రమంపీజీఐ తన ప్రోగ్రామ్ కింద ప్లాటినం స్వచ్ఛతను నిర్ధారించడానికి ఒక బలమైన ఆడిట్ ప్రోగ్రామ్‌ను అమలు చేయడానికి టీయూవీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. టీయూవీ దేశం మొట్టమొదటి ధృాఎవీకరణ సంస్థలలో ఒకటి. భారతదేశంలో నాణ్యత విప్లవంతో దగ్గరి సంబంధం కలిగి ఉంది. ప్లాటినమ్ గిల్డ్ ఇండియా నాణ్యత హామీ కార్యక్రమం కింద, ప్రతి ఒక్క ఆభరణం 95శాతం వరకు స్వచ్ఛతను కలిగి ఉంటుంది. ఈ హామీకి రుజువుగా, ప్రతి ముక్కపై 'పీటీ950' స్టాంప్ చేయబడింది. ఇతర ఆభరణాల నుంచి ప్రామాణికమైన ప్లాటినమ్‌ను వేరుచేసే ట్యాంపర్ ప్రూఫ్ నాణ్యత హామీ కార్డ్‌తో వస్తుంది. మీ కోసం ఎంచుకున్న ముక్క వివరణతో పాటు ఆభరణాలపై ప్రత్యేక గుర్తింపు సంఖ్య కూడా ముద్రించి ఉంటుంది. మా నాణ్యత హామీ కార్యక్రమం పారదర్శకతను నిర్ధారించడానికి, వినియోగదారుడు కొనుగోలు చేసే ప్లాటినం అత్యధిక నాణ్యతతో ఉండేలా ఉంది. నిజమైన విలువ అంటే అదే.



# జాతీయ బాలికల దినోత్సవంను పురస్కరించుకుని షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జాయింట్ సి.పి. క్రైమ్స్ అండ్ సిట్,ఉమెన్ సేఫ్ట్ వింగ్ డి.సి.పి.ల సంయుక్త ఆధ్వర్యంలో జంట నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని షీ టీమ్ ఏ.సి.పి.,ఇన్స్పెక్టర్‌తోపాటు మూడు షీ టీమ్స్‌లు తమవంతు కీలక పాత్రను పోషించారు. ఈ సందర్భంగా షీ టీమ్ అధికార,సిబ్బంది ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలనుకూడ బాలికలకు పంపిణీ చేశారు.

## 'కణిక' కవితాగానం..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కణిక సంస్థ ఆధ్వర్యంలో అయోధ్యరామయ్య భక్తికవితలతో కవిసమ్మేళనం ,శ్రీరామకథ బాలగేయసుధ ఆడియో ఆవిష్కరణ జరిగింది.. ఈమేరకు సంస్థ వ్యవస్థాపకురాలు రమాదేవి కులకర్ణి ఓ ప్రకటనలో తెలిపారు. రమాదేవి రచించిన శ్రీరామకథ ఆడియోను ఆవిష్కరించారు. ఆన్‌లైన్‌లోజరిగిన కవితాగానంలో 62మంది పాల్గొన్నారు. త్వరలో ఈ కవితనలు సంకలనంగా తీసుకువస్తామన్నారు. సాధనాల వెంకటస్వామి నాయుడు, విపంచిశశిధరశర్మ, సుధాకొలచన, సత్యనీలిమ,బి.ఉదయభాను ఈకార్య క్రమంలోపాల్గొన్నారని రమాదేవిపేర్కొన్నారు.



రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని అంబేడ్కర్ సచివాలయంలో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేకర్, గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్ :

# ఉన్నత స్థానాలతో మాస్టర్ సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్లుగా నిలిచిన కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు





హైదరాబాద్, మేజర్ న్యూస్: కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ కి చెందిన ఇద్దరు బి టెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు 2023 క్యూ 4లో ప్రపంచంలోనే టాప్ పొజిషన్లను సాధించారు. మహమ్మద్ ఫాతిమా గ్లోబల్ ర్యాంకింగ్స్లో 1వ స్థానాన్ని పొందారు. అదే సమయంలో బి. హర్ష సాయి సింగ్ ప్రతిష్టాత్మకమైన 2వ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ ఇద్దరు విద్యార్థులు సిఈహెచ్ మాస్టర్ విద్యార్థులు. సాంకేతిక నైపుణ్యం, అంకితభావాన్ని వీరు ప్రదర్శించారు, ఈసీ -కౌన్సిల్ నుండి సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్లు గా సర్టిఫికేషన్ పొందారు. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ కి చెందిన మెంటర్లు, ఫ్యాకల్టీ మార్గదర్శకత్వంలో, ఈ విద్యార్థులు ప్రధాన ఆపరేటింగ్ సిస్టమ్లు, డేటాబేస్లు, నెట్వర్క్‌లలోని లోపాలను విజయవంతంగా వెలికితీశారు. థ్రెట్ వెక్టర్ ఐడెంటిఫికేషన్ , నెట్వర్క్ స్కానింగ్, ఓఎస్ గుర్తింపు, దుర్బలత్వ విశ్లేషణ, సిస్టమ్/వెబ్ హ్యాకింగ్, మరిన్నింటిని కలిగి ఉన్న కఠినమైన సవాళ్ల ద్వారా వారి సైబర్ భద్రతా నైపుణ్యాలు గుర్తించబడ్డాయి. వారు నిజమైన కార్పొరేట్ నెట్వర్క్‌ను ప్రతిబింబించే 6-గంటల ఛాలెంజ్లో అద్భుతంగా రాణించారు. పరిశ్రమలో ఎదుర్కొంటున్న వాస్తవ-ప్రపంచ సవాళ్లను ప్రతిబింబించే 20 క్లిష్టమైన దృాఎశ్యాలను పరిష్కరించారు. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ డాక్టర్ జి.పి. సారథి వర్మ మాట్లాడుతూ, అంతర్జాతీయ వేదికపై మన విద్యార్థులు రాణిస్తుండటానికి మేము సాక్షిగా నిలుస్తున్న వేళ; ఇది ఆవిష్కరణ, సైబర్ సెక్యూరిటీ అవగాహన సంస్కృాఎతిని ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను వునరుద్ఘాటిస్తుంది. విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. వారు సైబర్ సెక్యూరిటీ రంగంలో, అంతకు మించి అర్థవంతమైన సహకారాన్ని అందించడం కొనసాగిస్తారని నేను విశ్వసిస్తున్నానని అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలలో కౌన్సిల్ ధృాఎవీకరణల కోసం నైపుణ్యం-ఆధారిత శిక్షణను అందిస్తోంది. కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీలో అకడమిక్స్ డీన్ అయిన డాక్టర్ హరి కిరణ్ వేగే, డా. ఎ. రోషిణి, ఇతర అంకితభావం కలిగిన అధ్యాపకులు, సిబ్బందితో పాటు, విద్యార్థులకు మార్గదర్శకత్వం, మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ రంగంలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : చెట్ల కొమ్మలను కత్తిరించడం వల్ల కింది ప్రాంతాల్లో అలీప్ ఎస్ఎస్ నుండి 11కేవీ ఆర్జీకే ఫీడర్ ఫీడింగ్ నుండి ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు వాసవి లేఅవుట్, విజయ డయాగ్నోస్టిక్స్, ప్రగతినగర్ సెంట్రల్ స్కూల్ ప్రాంతాలలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ఇందుకు ప్రజలు సహకరించాలని ప్రగతి నగర్ విద్యుత్ శాఖ అధికారి ఏఈ ఒక ప్రకటనలు తెలియజేశారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేయాలి

## ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అధికారులు పాటుపడాలి

### : నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండలంలో ప్రభుత్వ భూములను సంరక్షించేందుకు అధికారులు కృషి చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. పెద్ద శంకరంపేట పట్టణ శివారులో సర్వే నంబర్ 1.. 258 .. 217 .. 238 తదితర సర్వే నంబర్లలో ఉన్న పట్టా భూములను ఎవరైనా ఆక్రమిస్తే వారికి వెంటనే నోటీసులు పంపించి ప్రభుత్వ భూములను కాపాడుకోవాలన్నారు.. గత ఐదు సంవత్సరాల రికార్డులను తీసి ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ గ్రేసీ పైకి సూచించారు.. ఇరిగేషన్ ఐబి కి సంబంధించిన దాదావు నాలుగు ఎకరాల స్థలాన్ని వెంటనే సర్వే చేయించి తాసిల్దార్ హద్దులు పాతడంతో పాటు .. ఎవరైనా కబ్జాలు ఉంటే వాటిని తొలగించాలన్నారు.. పేట శివారులో అక్రమ వెంచర్లు ఉంటే వాటికి నోటీసులు అందించి సక్రమంగా ఉన్నాయో లేవో మరోసారి పరిశించాలన్నారు.. గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలి అన్నారు.. రాణి శంకరమ్మ భూములకు సంబంధించి బినామీ పేర్లమీద రిజిస్ట్రేషన్లు చేశారని తమ దృష్టికి వచ్చిందని వీటిపై కూడా తాసిల్దార్ వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.. ధరణి వచ్చిన తర్వాత తప్పుల తడకగా మారిందని పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.. పంచాయతీరాజ్ విద్యుత్ శాఖ అంగన్వాడి ఇతర శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను ఆయా శాఖల అధికారులు గ్రామాలలో పర్యటించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.. రేషన్ దుకాణాలలో పలుచోట్ల ముక్కున బియ్యం వస్తుందని ఈ బియ్యాన్ని ఎలా తినాలని పలువురు సభ దృష్టికి తీసుకువచ్చారు.. ఆధార్ సెంటర్లను కూడా మరో రెండు అదనంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.. మొదటిసారి సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డిని ఎంపీపీ జంగం శ్రీనివాస్ తో పాటు ఎంపీడీవో రఫిక్ ఉందిసా తాసిల్దార్ గ్రేసీ బాయ్ .. సర్పంచ్ అలుగుల సత్యనారాయణ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధుసూదన్ సురేందర్ రెడ్డి దానపల్లి నారా గౌడ్.. పండరి. ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట కలెక్టరేట్‌లో ఎన్డీఆర్ఎఫ్ మాక్ డ్రిల్





సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: విపత్తు ఆపద వచ్చినప్పుడు గాని ప్రమాదం జరిగినప్పుడు లేదా టెర్రరిస్ట్ లు అటాక్ చేసినప్పుడు రేడియేషన్ విడుదలైన సందర్భంలో ఏ విధంగా బాధిత వ్యక్తులను రక్షించడం, వారిని రక్షించే సిబ్బంది ఏ విధంగా సురక్షితంగా విధులు నిర్వహించడం అనే అంశం మీద 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ బృందం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అడిషనల్ డిసిపి మల్లారెడ్డిలు మాట్లాడుతూ దేశంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు , పరిశ్రమలు, కర్మాగారాలు, భూగర్భ గనులలో ప్రమాదాలు, టెర్రరిస్టుల అటాక్ జరిగినప్పుడు ప్రజలను రక్షించేందుకు ఎన్డిఆర్ఎఫ్ బృందం తక్షణమే స్పందించి విశేష సేవలు అందిస్తుందని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు వారిని వారు ఎలా రక్షించుకోవాలో ఇలాంటి కార్యక్రమాలు ద్వారా ప్రజలకు అర్థమవుతుందని ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించినందుకు ఎన్డిఆర్ఎఫ్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10 వ బెటాలియన్ ఎన్డిఆర్ఎఫ్ అడిషనల్ ఎస్పీ దామోదర్ సింగ్, ఇన్స్పెక్టర్ గౌతమ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్, పీ. నవీన్. కే. నవీన్న, గేష్ బట్టం, సందీప్ రావత్, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు షాదిముబారక్ చెక్కుల పంపిణీ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్హులైన మైనారిటీ లబ్ధిదారులకు ఐకేపీ భవనంలో బుధవారం నాడు ఎంపీపీ మమత అశోక్, నాయకులు,అధికారుల చేతుల మీదుగా 100116/-రూపాయల షాదిముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది

ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, సర్పంచ్ కేదార్నాథ్ పటేల్,యూత్ అధ్యక్షుడు ఎ.ప్రభాకర్,సొసైటీ చైర్మన్ నాగిశెట్టి పటేల్,పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ లు ప్రభాకర్, రాంచందర్, కార్యాలయం సిబ్బంది మరియు మైనారిటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి

**– సిద్దిపేటలో విద్యార్థులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు**

**– అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్**



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: ప్రతి బాలిక అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎనీమియా ముక్త్ భారత్ పథకంలో భాగంగా 8, 9 ,10 ,11, 12 తరగతి విద్యార్థినులకు హిమోగ్లోబిన్ శాత నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించి, పోస్టర్ ను రిలీజ్ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ఐరన్ అందించే పోషకాహారాలపైన అవగాహనను పెంపొందించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఎనిమియా ముక్త్ భారత్ నిర్దేశానుసారం రక్తహీనత స్థాయిని బట్టి విద్యార్థులకు అందించే ఐఎఫ్ఏ మాత్రలను, విటమిన్ సి మాత్రలను వైద్య బృందం ఆదేశాల మేరకు రోజువారీగా స్వీకరించాలని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ చైల్డ్ హెల్త్ డాక్టర్ విజయ రాణి, జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రామ్ గోపాల్ రెడ్డి, స్కూల్ హెచ్ ఎం మనోహర్, హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ పరిశీలన..

చిన్నకోడూరు మండల పరిధిలోని రామంచ గ్రామంలో వెడ్నస్ డే టెన్ మినిట్స్ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అంగన్వాడి సెంటర్-2 ను పరిశీలించారు. సెంటర్ లో ఉన్న తల్లులు, బాలింతలు, 3 నుండి 6 సం. పిల్లలకు అందుతున్న అంగన్వాడి సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో బాలింతలకు, కిషోర బాలికలకు నిర్వహించిన కార్యక్రమంలో పోశకాహార లోపం, అతి తీవ్ర పోషకాహార లోపం గల పిల్లలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని విజయ రాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను ఇవ్వాలి

**– సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**

**– డిఎల్పిఓకి వినతి పత్రం అందజేత**



గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ డివిజన్ పరిధిలోని గజ్వేల్, ములుగు, వర్గల్, మర్కుక్, జగదేవ్పూర్, రాయపోల్, కొండపాక మండలాల్లో పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గజ్వేల్ డి ఎల్ పి ఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న గ్రామపంచాయతీలలో సుమారు ఆరు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అనేక గ్రామాల్లో మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని అన్నారు. స్థానిక ఎంపీఓ మరియు పంచాయతీ సెక్రెటరీ నిధులు లేవని చెబుతూ తమ చేతిలో ఏమీ లేదని చెబుతున్నారని అన్నారు. రెండు మూడు నెలలుగా జీతాలు రాకపోతే కార్మికుల యొక్క రోజు వారి అవసరాలు ఎలా తీరుతాయని ప్రశ్నించారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలతో వచ్చే వేతనం సరిపోక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతుంటే ప్రస్తుతం వస్తున్న వేతనాలు రాకపోవడంతో అప్పుల పాలు కావడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పెండింగ్లో ఉన్న కార్మికుల వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కనీస సర్కులర్ కూడా అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. ప్రతినెల ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు ఇవ్వడం లేదన్నారు. ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని చెప్పిన అనేక గ్రామాల్లో ఇప్పటికీ కట్టడం లేదని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే కనీస పరమైన సౌకర్యాలు కల్పించి బీమా అమలు చేయాలని వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో గ్రామపంచాయతీ కార్మికులను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిఎల్పిఓ మాట్లాడుతూ సెక్రటరీతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు యాదగిరి, నాగరాజు, భరత్, చెన్నయ్య, బాబురావు, బిక్షపతి, బాబు, నాంపల్లి, రాములు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.